GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

గురువారం 08-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# అంబేద్కర్ అనేది పేరు కాదు దేశ ప్రజల జీవన రేఖ..!

- భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ పేరుంటుంది...!
- అంబేద్కర్ వ్యక్తిగా కాదు..శక్తిగా మనందరి శరీరంలో ప్రవహిస్తున్నాడు...!
- దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గం అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ...!
- అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత జీవిత లక్ష్యాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలి...!
- వికారాబాద్ లో 12 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ ప్రముఖులు..!
- దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్...!
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్...!



2లో

క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

దేశంలోని కోట్లాది మంది దళిత, గిరిజన, బహుజనులు తలేత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆ దైర్యం పేరే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎన్నేపల్లి కూడలిలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి,బి.మనోహర్ రెడ్డి,కాలే యాదయ్యలతో కలిసి భారత రత్న,రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీంరావ్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక చరిత్ర కాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జేడు, మే 07, (క్రైమ్ మిర్రర్ న్యూస్): ములుగు జిల్లా వాజేడు మండలంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మండలంలోని టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని, వాజేడునాగారం నుండి పాయబట్ల



మిగతా 8లో

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, మే 07 (ప్రజా జ్యోతి) :** జగద్గిరిగుట్ట లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర, కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, లక్ష్మీ నర్సయ్య, రమేష్ గుప్తా, స్వామి, ప్రవీణ్, శంకర్, నర్సింహ, నరేందర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్య కేంద్రంలో బేబీ బర్త్ వెయిటింగ్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**వాజేడు మే 07, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బర్త్ వెయిటింగ్ హాల్ ను బుధవారం ప్రారంభించారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు, ఐటీడీఏ ఏటూరునాగారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్, వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ లతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్య అధికారి జ్ఞానస, వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టేకులగూడెం గ్రామంలో వైద్య శిబిరం

**వాజేడు, మే 07, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల టేకులగూడెం గ్రామంలో జాతీయ కార్యక్రమాల అమలులో భాగంగా బుధవారం కొడవలి కణ వ్యాధి(సికిల్ సెల్ ఆనీమియా) నిర్ధారణ పరీక్షలు, మలేరియా నిర్ధారణ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇల్లుల భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటుచేసి 70 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం హెచ్ఈఓ వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వలన ఎండ తీవ్రత పెరిగి భూగర్భ జలాలు ఇంకిపోతున్న వేల ఉపరితలం మొత్తం అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటున్నాయని, దీని వలన వచ్చే వడదెబ్బ, ఇతర సంబంధిత వ్యాధులకు గురికాకుండా ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ తిరుపతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అనేది పేరు కాదు దేశ ప్రజల జీవన రేఖ..!




(మొదటి పేజీ తరువాయి)

విద్యా, ఉద్యోగాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు భారతరత్న డాక్టర్ భీం రావు అంబెద్కర్ అన్నారు.వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నేపల్లి చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా మన వికారాబాద్‌కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు. విద్యా,ఉద్యోగాలు,రాజకీయ,సామాజిక రంగాలలో తమ వాటాను పొందుతూ,ప్రజాప్రతినిధులు అవుతున్నామంటే అంటే దానికి కారణం అంబేద్కర్ అని చెప్పారు.తాను పడిన కష్టాలు,తాను అనుభవించిన బాధలను భవిష్యత్తులో తన జాతి పడకూడదని అంబేద్కర్ రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రాన్ని మనకు ఇచ్చారని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ సన్మార్గాన్ని చూపించారని,అట్టి దారిలో నడిచి మనం ఉన్నత స్థానాలను అందుకోవాలని స్పీకర్ సూచించారు.పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నరంటే అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం అన్నారు.నేను శాసనసభ స్పీకర్ అయింది అంటే అంబెద్కర్ కల్పించిన రిజర్వేషన్ల బిక్షనే అన్నారు.అసమానతలు, అస్పృశ్యత సంకెళ్ళను చేదించి భారతదేశమే కాదు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని స్పీకర్ కొనియాడారు.అంబెద్కర్ ఎవరెస్టు శిఖరం లాంటి మేరు నగధీరుడని, ఁఅంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ అన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడని స్పీకర్ అన్నారు.అంబెద్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నారని చెప్పారు.భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ పేరు ఉంటుందని, ఈరోజు ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీల వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగమేనని ఆయన అన్నారు.అంబెద్కర్ గారు ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదని వారు ఈ దేశ ప్రజల ఆస్థి అని స్పీకర్ తెలిపారు. తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదని, అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన సాగుతుందని అన్నారు.దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని, ఎస్సీ ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు.దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో,బాబా సాహెబ్ అంబెద్కర్ గారు కల్పించిన రిజర్వేషన్లతో మనం ఎలా లబ్ధి పొందుతున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పీకర్ తెలిపారు.అంబేద్కర్ పోరాట స్పూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని స్పీకర్ ఆకాంక్షించారుఅంబేద్కర్ ఈ దేశ దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు ఒక కాగడా లాగా వెలుగును పంచుతున్నారని,ఆ వెలుగులో మనం విజయం అనే గమ్యాన్ని అందుకోవాలని అప్పుడే అంబేద్కర్ నిజమైన నివాళు లర్పించిన వారమవుతామని స్పీకర్ పేర్కొన్నారు.



**దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు అంబేద్కర్...!**

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి..!**

దేశానికి దిక్సూచి చూపిన మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావిణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.

**అంబేద్కర్ ను యువత స్పూర్తిగా తీసుకోవాలి...!**

**ప్రభుత్వ చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి..!**

బాబా సాహెబ్ అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగా తీసుకొని,వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. మహనీయుల విగ్రహాలను స్థాపించుకుంటున్నామంటే వారి యొక్క త్యాగం, సేవలను ముందు తరాలు తెలుసుకునేందుకు అని ఆయన అన్నారు. మహనీయుల కన్న కళలను నిజం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

**దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది..!**

**ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం..!**

సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు తన జీవితకాలం పోరాడిన మహా వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు.అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.దేశ భవిష్యత్తు బాగుండాలనే వారి ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్,ఆర్థిక కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్,ఆర్టిఏ మెంబర్ జాఫర్,దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు,స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొన్యాల దళితుడి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

- దాడి చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలి - ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- దళితుల పై దాడులు అరికట్టాలి కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కొన్యాల గ్రామంలో బాధితుడు రాజీవ్ గాంధీని పరామర్శించిన కేవీపీఎస్ బృందం

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** కొన్యాల దళితుడి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి హత్నూర మండలం కొన్యాల గ్రామంలో బాధిత దళితుడు రాజీవ్ గాంధీ నీ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. కొన్యాల గ్రామంలో ఉన్న కంచర చెరువు నీళ్ల చెరువు కింద ఉన్న పొలాలకు పంటకు నీళ్లు ఇవ్వాలని అడిగినందుకు మమ్మల్ని ప్రశ్నిస్తావా.. అంటూ గ్రామంలోని అగ్రకులాలకు చెందిన వ్యక్తులు రాజీవ్ గాంధీని విపరీతంగా కొట్టడంతో గాయాలయ్యాయని మాణిక్యం తెలిపారు. రక్తం వచ్చేట్లు కొట్టారని చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్న అగ్రకులాలకు చెందిన వ్యక్తులకు రాజకీయ నాయకుల అండ ఉండటంతో వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో నుండి నీళ్లు ఇవ్వకపోవడం వల్ల చెరువు కింద వేసిన పంట పొలాలకు నీళ్లందక పంట చేతికి రాలేదని దీంతో దళిత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. గ్రామంలో చెరువు నీళ్లు రైతుల పంట పొలాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అలాంటి పరిస్థితి ఈ గ్రామంలో లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా చెరువు నీళ్లు మొదటి ప్రాధాన్యతగా చెరువు కింద పంట పొలాలు తడవడానికి ఇవ్వాలని



డిమాండ్ చేశారు. అలాగే రాజీవ్ గాంధీ పై దాడి చేసి రక్త గాయాలకు కారణమైన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని వారి పైన హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితుడు రాజీవ్ గాంధీకి రక్షణ కల్పించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివకుమార్ హత్నూర మండల నాయకులు శేఖర్ మహిపాల్ మాల మహానాడు జిల్లా నాయకులు ఆంజనేయులు కొన్యాల దళితులు వీరన్న ఏసన్న దేవరాజ్ ప్రభు దావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా సదస్సును జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**చౌటుప్పల్, మే 07(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమలజీవి అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా " ఈనెల 12వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చౌటుప్పల ప్రాంతంలో సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ



ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు. అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య వర్ధంతి సందర్భంగా " భూమి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ - పాలకుల వైఖరి " పై సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వము పాల్గొంటున్నారని ఈ సదస్సులో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొయ్ యాదయ్య, మానె సాలయ్య, రాపోతు పద్మ, మండల ఉపాధ్యక్షులు మీసాల శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి చింతల సుదర్శన్, మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, కొంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎస్ సి ఏ సభ్యుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రానికి చెందిన ఎఫ్ ఎస్ సి ఏ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందగా అంజిరెడ్డి కుటుంబాన్ని ఎఫ్ ఎస్ సి ఏ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి కుమార్తె కొంతం హర్షిత పేరున సంఘము తరుపున 87,000 రూపాయలను ఫిక్సడ్ డిపాజిట్ చేసి వారి కుటుంబానికి అందచేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అన్ని విదాల సహాయ, సహకారాలను అందిస్తామని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షుడు కొండూరు బాలరాజు, గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ప్రధాన కార్యదర్శి గంజి చండిప్రసాద్, కుంభం వెంకటపాపిరెడ్డి, ఐటిపాముల ప్రభాకర్, ఐటిపాముల రవీంద్ర, యానాల సత్యనారాయణ రెడ్డి, కూర శ్రీనివాస్, బోళ్ల నాగరాజు, వెల్లంకి మురళి, కీర్తి రమేష్, పోలేపాక భిక్షపతి, పబ్బు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవి జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు, గీతా, వాసవి మాత పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణము, అమ్మవారి పల్లకి సేవ, మహిళలచే సామూహిక కుంకుమార్చన, అమ్మవారి డోలరహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలలు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు మంగళహారతి, అనంతరం తీర్థ ప్రసాదాలు భోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ, మండల సంఘం నాయకులు అనుబంధ సంఘాలు వాసవి క్లబ్, ఆవోప, మహిళా సంఘం నాయకులు, నాయకురాలు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి విద్యార్థులకు సాధారణ రక్షణ పై శిక్షణ



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఎన్ సి సి విద్యార్థులకు సాధారణ రక్షణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఆపద సమయంలో పౌరులు తమకు తాము ఏ విధంగా రక్షించుకోవాలో గాయపడిన వారిని ఆసుపత్రికి ఏ విధంగా తరలించలేని విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్, ఎన్ సిసి సిటిఓ సురేష్, అధ్యాపకులు మురళి, బిక్షం, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు."పది'లో ది కొల్డాన్ హైస్కూల్ విద్యార్థిని దేవి షి ఘన్సీకి అత్యధిక మార్కులు

# దేవేషిని సత్కరించిన పాఠశాల నిర్వాహకులు



**ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్:** ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చంపాపేటలోని ది కొల్డాన్ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని గుమ్మల్ల దేవేషి 587/600 మార్కులను సాధించింది. అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థిని గుమ్మల్ల దేవేషిని పాఠశాల నిర్వాహకులు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందంచే పాఠాలను బోధించడం ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**చౌటుప్పల్,మే 07(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, మీరందరూ వారి రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు, చిన్నకొండూరు గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ, సైదులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆనాడు అనేక పోరాటాలు చేసి సాధించుకుంటే నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. నీడ కోసం టెంట్, తాగడానికి సరిపడా నీళ్లు, మెడికల్ కిట్టు, పనిచేయడానికి పనిముట్లు ఆనాడు ఇస్తే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం ఆ మౌలిక వసతులు అన్ని తొలగించిందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీ కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. రెండు పూటలా ఫోటోల విధానం, ఆధార్ కార్డు అనుసంధానము చేసి అనేక కొర్రీలు పెడుతుందని విమర్శించారు. పేరుకు రోజుకు 307 రూపాయలు ఇవ్వాలని ఉన్న కొలతల పేరుతో 150 నుండి 200 రూపాయలు దాట్టడం లేదని ఈ చాలీచాలని కూలితో తమ కుటుంబాలు ఏ విధంగా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 ఇచ్చి, మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఉపాధి రక్షణ కోసం, డిమాండ్ల సాధన కోసం ఈనెల 20న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని నర్సింహ, సైదులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాపోతు పద్మ, మానె సలయ్య, మండల ఉపాధ్యక్షులు చింతల సుదర్శన్, జక్కిడి రమణారెడ్డి, గూడూరు తిరుమల్ రెడ్డి, సంజీవ లక్ష్మయ్య, జక్కిడి రాజిరెడ్డి, ఉపాధి హామీ కార్మికులు పార్వతమ్మ సత్తమ్మ, అండమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ ,యశోద రమణమ్మ, ఐలమ్మ, పావని నిర్మల, సుగుణ, శంకరమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ, అనిత, లావణ్య, నరసింహ, ముత్తయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాపయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...!

- బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు..!
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి...!




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని,అడగకముందే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.బుధవారం నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామానికి చెందిన సుమారు 30 మంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ విధానాలకు కట్టుబడి చేయాలని,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు,పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందించన కేసీఆర్కు అండగా ఉండాలని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీని మండలంలో విస్తరించడానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్లు శాంత కుమార్ పురుషోత్తంచారి,ప్రచార కార్యదర్శి ఆసిరెడ్డిగారి వెంకట్రెడ్డి,యూత్ వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కెపిహెచ్బి ఐదవ ఫేసులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందించిన సంక్షేమ సంఘం నాయకులు

**కూకట్ పల్లి, మే 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్పల్లిలోని కెపిహెచ్బి డివిజన్ ఐదవ ఫేస్ సంక్షేమ సంఘం నాయకులు కాలనీలో ఎదుర్కొంటున్న పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ ఈటెల రాజేందర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణమే సిఫార్సులు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముక్కంటి, ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, సభ్యులు వివి రావు, డివిఎస్ రాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## బునాదిగాని కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, వలిగొండ :** బునాదిగాని కాలువ పనులను బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మత్త అనంతరం ఎర్రగుంట వద్ద నుండి వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, నాయకులు బత్తిని సహదేవ్, జక్కజంగారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి, మే 07 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట లో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో జరిగిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన కళశ యాత్ర, కుంకుమ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేని చంద్రకాంత్ రావు, లక్ష్మీ నర్సయ్య, రమేష్ గుప్తా, స్వామి, ప్రవీణ్, శంకర్, నర్సింహ, నరేందర్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిట్ట మధ్యాహ్నం ఇండ్లల్లో దొంగలు.. బంగారం నగదు స్వాహా..

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** ఒకే రోజు రెండు దొంగతనాలు జరిగిన సంఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. కుక్కడాల వెంకన్న అనే వ్యక్తి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరుపుతున్నారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పిర్యాదుదారుడి ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు మూసి ఉన్న తలుపులను తెరిచి, బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం, నగదును దొంగలు అపహరించారని, ఇదే రోజు పాల్వాయి నిరంజన్ అనే వ్యక్తి ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలిపారు.. సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్ఐ యాదయ్య అక్కడి పరిస్థితులను పరిశీలించారు.. పిర్యాదును తీసుకుని విచారణ చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు..



# అర్హులకు అందని ద్రాక్షగా ఇందిరమ్మ ఇండ్లు..

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రావటం లేదని, వారి పేర్లు జాబితాలో లేవని, కేవలం అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే అధికారులు ఇండ్లను మంజూరు చేస్తున్నారని అనేక ఆరోపణలు వస్తున్నాయి.. ఈ నేపథ్యంలో చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎంపిడివో నిర్లక్ష్యమే ఇందుకు కారణమని చెబుతూ, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు బైటాయించి కూర్చున్నారు.. మంజూరైనా జాబితా ప్రజలకు తెలియకుండా, ప్రతిపక్ష నాయకులకు తెలియకుండా గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారని, ప్రతిపక్ష నాయకులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.. గత ప్రభుత్వంలో లబ్ధిపొందిన వారు కాకుండా, మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను పంపిణి చెయ్యాలని, లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు అశోక్, ఆంజనేయులు, శంకర్, పెద్దయ్య, యాదయ్య, భాస్కర్, స్వామి, పవన్, నర్సింహా, ఆంజనేయులు, ధనరాజ్, వెంకటేష్, విష్ణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# రజక సంఘం రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బర్లపాటి జయరాం తండ్రి బాలనరసింహం మరణం బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కొట్టి శేఖర్, ఉప్పల లింగస్వామి**

**హైదరాబాద్, మే 07(క్రైమ్ మిర్రర్):** రజక సంఘం రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బర్లపాటి జయరాం తండ్రి బాల నరసింహం బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికోటి శేఖర్, నారాయణాపుర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి,తెలంగాణ రాష్ట్ర రజక సంఘం కమిటీ కన్వీనియర్ పుణె సంపత్. బాల నరసింహం కి శ్రద్ధాంజలి ఘటిస్తున్న తెలంగాణ రజక సేవా సంఘం ఖమ్మం జిల్లా కమిటీ నుంచి జోహార్లు అర్పిస్తూన్నారు..



# అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక చేస్తే కఠిన చర్యలు

- రఘుపతి పేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన
- గామాలలో త్రాగు నీటి కి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి
- త్వరితగతిన ధాన్యం తరలించాలి
- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి :** జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేస్తూ సమృద్ధిగా త్రాగు నీటి సరఫరా చేయాలనీ, ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతి పేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని, లింగసానిపల్లిలో మంచినీటి సరఫరాపై మిషన్ భగీరథ సంపు హౌస్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందని, సిమెంటు ధర మార్కెట్ కనుగుణంగా అందించాలని, ఎవరైనా అధిక ధరలకు అమ్మిన, ఇంటిని నిర్మించే మేస్త్రీలు అధికంగా డబ్బులు అడిగిన కఠినచర్యలు తీసుకుంటామన్నారు. వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. రఘుపతి పేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని, రీజిస్టర్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, లారీల కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. తేమ శాతం రాగానే కొనుగోలు చేసి లారీల ద్వారా మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని త్వరగా దించుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు సమర్ధ నిర్వహణకు తగు సూచనలు సలహాలు అందించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకట్ రాములు, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.


# రాజ్యాంగము ఆవశ్యకతపై వర్క్ షాప్

- రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు
- దేశంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు
- ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు....ఆవేదన వ్యక్త పరిచిన కవులు, కళాకారులు
- రాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలు




**కూకట్ పల్లి, మే 07 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో కూకట్ పల్లి చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు, పాత్రికేయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని, కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని, రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని అన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి, బత్తుల సిద్దేశ్వర్ పటేల్, ఆస్కాని మారుతి సాగర్, సృజన హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, కవి గాయకులు జిలకర శ్రీనివాస్, సొంటి రెడ్డి పున్నా రెడ్డి, గడ్డమీది బాల్ రాజ్, సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, అంజి బాబు, కవులు, కళాకారులు, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి రచయిత, బుక్కా సత్యనారాయణకు డాక్టరేట్ పురస్కారం ప్రధానం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** న్యూఢిల్లీ కి చెందిన ప్రముఖ సంస్థ డాక్టర్ దోమనా చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ నేషనల్ ప్రెసిడెంట్ చెన్నారావు వెల్ఫేర్ సొసైటీ న్యూఢిల్లీ కు చెందిన వారి ఆధ్వర్యంలో ఈ నెల 17న న్యూఢిల్లీలో కళామంచ్ ఏసి ఆడిటోరియం ఆపోజిట్ ఆంధ్ర అసోసియేషన్ రోడ్ న్యూఢిల్లీ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఆ వేదికపై డాక్టరేట్ పురస్కారం అందుకోబోతున్నారు. ఈ డాక్టరేట్ పురస్కారం తెలంగాణ రాష్ట్రంలో వీరి ఒక్కరికే డాక్టరేట్ దక్కటం ఎంతో చెప్పుకోదగ్గ విషయం. ఈ డాక్టరేట్ పురస్కారం అందుకున్న తొలి జిల్లా వ్యక్తిగా అరుదైన గుర్తింపును పొందనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రపంచ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ ఆలపాటి అడిషనల్ స్పీకర్ డాక్టర్ పైడి నవనీత రవీందర్ స్పీకర్ డాక్టర్ దోమల చిన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ స్పెషల్ చీఫ్ గెస్ట్ రవికుమార్ డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ న్యూఢిల్లీ. ముఖ్య అతిథి డాక్టర్ దాడి సత్యనారాయణ. ఎక్స్ మేయర్ మరియు కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ స్పెషల్ చీఫ్ గెస్ట్ డి నాగేశ్వరరావు ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్ న్యూఢిల్లీ చేతుల మీదుగా సత్యనారాయణ ఈ డాక్టరేట్ అందుకోబోతున్నారు. దోమలు చెన్నారావు ఫౌండర్ అండ్ చైర్మన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో సేవలందించిన వారికి డాక్టరేట్ ప్రధానం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం నుండి ఆయా రంగాల్లో సేవలు అందించిన కవి రచయిత సామాజిక సేవకులు సత్యనారాయణ సేవలను గుర్తించి న్యూఢిల్లీకి ఆహ్వా నం పంపించి పురస్కారం అందించడం జరుగుతుందని చైర్మన్ శ్రీ చెన్నారావు పేర్కొన్నారు. ఇలా సేవ దృక్పథం కలవారిని గౌరవించుకోవడం గొప్ప సాంప్రదాయమని పేర్కొన్నారు. బుక్కా సత్యనారాయణ మట్టి మనుషుల మౌనం నివురు గప్పిన నిజం 60 ఏళ్ల సామాజిక సాహితీ ప్రస్థానం వంటి పుస్తకాలు వెలువరించి తన రచనలతో సామాజిక చైతన్యం కలిగించారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొని అప్పటి ముఖ్యమంత్రి చే సాహితీ పురస్కారం నగదు పురస్కారం అందుకున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో నిర్వహించిన 6 ప్రపంచ తెలుగు రచయితల మహాసభల అన్నింటిలో పాల్గొని జిల్లా స్థాయి నుండి రాష్ట్ర జాతీయ స్థాయికి ఎదిగారు. డాక్టర్ సినారె గజల్ శ్రీనివాస్ మండలి బుద్ధ ప్రసాద్ జీవీ సుబ్బారావు జీవి పూర్ణచంద్రరావు వంటి ప్రముఖుల సాహితీ వారసత్వంతో ఒంగోలు రాజమండ్రి విశాఖపట్నం వరంగల్ కరీంనగర్ నిజామాబాద్ సాహితీ సభల్లో కీర్తి పురస్కారాన్ని అందుకున్నారని గుర్తు చేశారు. వీరు కవిగా రచయితగా సమాజ సేవకులుగానే కాక వికాస వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మునిసిపల్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులుగా పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులుగా సీనియర్ సిటిజన్ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బహుముఖ సేవలు అందిస్తున్నారని ముఖ్యులు అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో చనిపోయిన వారిని ఖననం చేయుట, చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సహాయం ఇప్పించటం కరోనా పరిస్థితులపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్య క్రమాల్లో విరివిగా పాల్గొని మరియు అనాధలకు అన్నదానం వివిధ సేవ రంగాలలో సేవలు అందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు డాక్టరేట్ అందుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయం అన్నారు. సత్యనారాయణ మునుముందు ఇంకా ఎన్నో పురస్కారాలు అవార్డులు అందుకోవాలని అభిలాష ఇస్తున్నట్లు వికాస వేదిక అధ్యక్షులు సాధనాల వెంకటస్వామి నాయుడు ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ వికాస వేదిక జిల్లా కార్యవర్గం జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, అక్షరాలు తోవా నిర్వాహకులు నామా పురుషోత్తం రాచమల్ల ఉపేందర్ శ్రీనివాస్ పలువురు కవులు రచయితలు సత్యనారాయణకు డాక్టరేట్ రావడం ఎంతో ఆనందదాయకమని ఇంకెన్నో పురస్కారాలు అందుకోవాలని అన్నారు.

# వాడపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా కఠిన చర్యలు.**



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ సబ్ డివిజన్ లోని వాడపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి, పలు రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు, వారి పనితీరును, పోలీస్ స్టేషన్ స్థితిగతులు తెలుసుకొని, స్టేషన్ రైటర్, లాక్ అప్, ఎస్. హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పరిశీలించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ, అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ, వారి పిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించే విధంగా పనిచేయాలన్నారు.. అలాగే గ్రామ పోలీసు అధికారులు ప్రతి రోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శిస్తూ, ప్రజలతో మమేకమవుతూ కొత్త వ్యక్తుల కదలికలు, సైబర్ నేరాలపట్ల అవగాహన సిసిటివిల ప్రాముఖ్యత పట్ల అవగాహన పరుస్తూ, నేరాల నియంత్రణ అదుపుకు కృషి చేయాలన్నారు.. దొంగతనాలు జరగకుండా రాత్రి, పగలు గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.. జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి అక్రమ గంజా, పీడీయస్ బియ్యం, అక్రమ ఇసుక రవాణా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలపైన పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయలన్నారు.. అనంతరం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలని ఉద్దేశ్యంతో సన్న వడ్లపైన ఇస్తున్న బోనస్ ఆసరాగా తీసుకుని, కొంతమంది దళారులు, మిల్లర్లు రైతుల పేరిట ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారని, ఇప్పటికే అక్రమంగా ధాన్యం తరలిస్తున్న ఏడు లారీలను గుర్తించి, ఏడు కేసులు నమోదు కేసులు చేయడం జరిగిందన్నారు.. జిల్లా సరిహద్దు ప్రాంతమైన వాడపల్లి, విజయపురి సాగర్ వద్ద చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ద్వారా, రెవిన్యూ అధికారుల సమన్వయంతో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా దళారులు, ఏజెంట్లు ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సిఐ పియన్డి ప్రసాద్, వాడపల్లి యస్ఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు..

# ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలబడి వారి ధైర్యాన్ని మెచ్చుకోవాలి

**సుర్వి యాదయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపూర్, మే 07(క్రైమ్ మిర్రర్):** పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై జరిపిన వైమానిక దాడులను స్వాగతించిన బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకుడు తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు చేసిన దాష్టికానికి గట్టిగా సమాధానం ఇచ్చిన భారత సైన్యం. భారత సైన్యం తన సత్తాను చాటింది. భారత సైన్యం చర్యలు అభినందనీయం ఇలాంటి సమయంలో పార్టీలకతీతంగా ఐక్యతను చాటాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరు భారత సైన్యానికి అండగా నిలబడి వారి ధైర్యాన్ని మెచ్చుకోవాలి.

# రియల్ హీరోస్ అవార్డు గ్రహీతలకు ఎస్పీ అభినందనలు..

**పార్థి గ్యాంగ్ ను చాక చక్యంగా పట్టుకున్న విష్ణు వర్ధన్ గిరి, విక్రమ్..**



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జీ నెట్వర్క్ తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీతలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.. గత కొన్ని నెలల క్రితం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అయిన పార్థీ గ్యాంగ్ ను, చాకచక్యంగా సమర్థవంతంగా అడ్డుకొని, నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించిన సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణు వర్ధన్ గిరి, ఐటీ కోర్ విభాగంలో పనిచేస్తున్న కానిస్టేబుల్ విక్రమ్ ల సేవలను గుర్తించి, జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సందర్భంగా, ఇరువురికి జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు సేవలందించే అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు.. తమ సేవలను గుర్తించి ప్రభుత్వం అందించిన అవార్డుల పట్ల, విష్ణువర్ధన్ గిరి, విక్రమ్ లు ధన్యవాదాలు తెలిపారు.. తమ విజయానికి వెన్నంటే ఉండి, ప్రోత్సాహం అందించిన ఉన్నత అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.. మా ఈ జీవితాలు పోలీస్ డిపార్ట్మెంట్ కి అంకితమని, ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు..



# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టివేత

**మద్దూర్, మే 7:** నారాయణపేట జిల్లా కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి వాగు దగ్గర బుధవారం రోజు కోస్గి ఎస్సై బాలరాజు దాడులు నిర్వహించగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై వివరించారు. అక్రమంగా ఇసుకను ఎవరు తరలించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల ట్రాక్టర్ యజమాలకు ఆయన హెచ్చరించారు. కురువ మల్లేష్, రవీందర్ రెడ్డి, మల్లేష్ అనే వ్యక్తి లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలి

**౨- జిట్ట నగేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** కేంద్ర ప్రభుత్వ కార్మికవ్యతిరేక విధానాలను నిరశిస్తూ మే 20 వ తేదీ జరిపే దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో బుధవారం నాడు స్థానిక మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాస్, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు కు ఆయా సంఘాల ప్రతినిధులతో కలిసి సమ్మె నోటీసులను అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కొత్త గా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నేటి పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలకు అతీతంగా జరిగే సార్వత్రిక సమ్మె ను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు )జడల నర్సింహా, బాకీ అండాలు,జిట్ట నరేష్,దుర్గేష్, కిషన్, లింగస్వామి, శేఖర్, ముత్తయ్య,పద్మ, ధనలక్ష్మి,శోభ, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణ రెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ
- 20న భారత్ బందును జయప్రదం చేయండి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనగా బయలుదేరి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర లోటు ఆర్థిక పరిస్థితుల కారణంగా రానున్న కాలంలో ప్రజా సంక్షేమ పథకాలను కొనసాగించలేమని సామాన్య ప్రజానీకం, ప్రభుత్వ ఉద్యోగులు సహృదయంతో అర్థం చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేడుకోవడం తన అసమర్థ విధానాలకు అద్దం పడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉందో తెలియకుండానే ప్రజలకు ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రైతులు, కార్మికులు, ఉద్యోగులు, కూలీలు తమ మనోధైర్యాన్ని కోల్పోయేలా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర కుటుంబ పెద్దగా ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు తలెత్తిన ధైర్యంతో ముందుకు సాగాలే తప్ప పెట్టుబడులు రావడం లేదని, అప్పులు పుట్టడం లేదని ప్రజలు మనోధైర్యం కోల్పోయేలా వ్యవహరించడం సమస్యకు పరిష్కారం కాకపోగా ప్రజలు తీవ్ర గందరగోళానికి గురవుతారన్నారు. ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికైనా పునరాలోచిన చేసి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ కమిటీల పేరుతో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అనేక అవకతవకులు చోటు చేసుకున్నాయన్నారు. ఇందిరమ్మ కమిటీ వారు కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన వారినే ఎంపిక చేస్తూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులను మోసం చేస్తున్నారన్నారు. కొంతమంది అర్హత కలిగిన లబ్ధిదారులను తమ పార్టీలోకి వస్తేనే ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని బెదిరింపులకు గురి చేయడం దారుణమన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారుల విషయంలో అధికారులు గుర్తించిన జాబితాను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను తక్షణమే స్థానిక పంచాయతీ నోటీసు



బోర్డులో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. తద్వారా ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందా లేక అనర్హులకు అవకాశం కల్పించిందా అనేది ప్రజలే తేల్చుకుంటారన్నారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 20న జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, కూలి సంఘాలు, ఉమెన్స్ వర్కర్స్, స్కీమ్ వర్కర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు, ఉద్యమాలకు పరిమితం కాకుండా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అండగా నిలుస్తుందన్నారు. గత 29 నెలలుగా స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల నెల ఉచిత వైద్య శిబిరం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, దివ్యాంగులకు వృత్తి వ్యాపార నైపుణ్య శిక్షణ తరగతులతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. సేవా కార్యక్రమాల కొనసాగింపులో భాగంగా ఈనెల 18న స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, నాయకులు రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, భూక్య కృష్ణ, కోదండ రామారావు, బలుసు హనుమంతరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, ఎరదేశి నరసింహారావు, బొడ్డు మధు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, చింతలపాటి భాస్కర్, కేవీ చారి, దండ సైదారావు, గురజాల వెంకటేశ్వర్లు, మేగడ లింగరాజు సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# శత్రుపూరిత పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాలానగర్ డిసిపి సురేష్ పిలుపు**

**బాలానగర్, మే 07 (క్రైమ్ మిర్రర్) :** శత్రుపూరిత పరిస్థితులను, శత్రువుల దాడుల ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు బుధవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఇండ్లపై జరిగే దాడుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనసందోహం ఎక్కువగా ఉన్నటువంటి హొటళ్లు, సినిమహాళ్లు, ఫంక్షన్ హాల్లో ఉండాలని కోరారు. అధికారిక వర్గాల నుండి వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని మూలాలపై ఆధారపడవద్దని



సూచించారు. విధులను నిర్వహిస్తున్న పోలీసులు, మిలిటరీ అధికారులు, వాయు సేన అధికారుల ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టవద్దని కోరారు. స్థానిక కాలనీలు, బస్తీల్లో ఎక్కడైనా అలజడులు, సంఘటనలు జారితే ముందుగా ప్రజలను ఇళ్ల నుండి దూరంగా తరలించాలని, కంగారు పడకుండా సమాచారాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారులు, బాలానగర్ ఎసిపి హనుమంత రావు, బాలానగర్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ట్రాఫిక్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వరవర రంగనాయక దేవాలయ భూముల కౌలు వేలం పాటలు

**కోదాడ మే 07 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ: కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వరవర రంగనాయక దేవాలయ భూముల కౌలు వేలం పాటలు బుధవారం దేవాలయములో మిర్యాలగూడెం దేవాలయాల పర్యేవేక్షణాధికారి పి ఏడుకొండలు దేవాలయ ఈవో తుమ్మల వెంకట చలపతి ఆధ్వర్యంలో నిర్వహించారు దేవాలయం క్రింద ఉన్న 16 ఎకరాల 16 కుంటల భూమిని సంవత్సరం కౌలు ఐదు లక్షల 30 వేల రూపాయలకు కుక్కడకు ప్రవీణ్ వేలం లో దక్కించుకున్నారు అలాగే దేవాలయం కింద ఉన్న మరో ఆరు ఏకరాల ఆరుకుంటల భూమిని సంవత్సరం కౌలు కింద 75 వేల రూపాయలకు సుల్తాన్ని రాంబాబు వేలంలో దక్కించుకున్నాడు దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేలంపాటలో పాలకవర్గ సభ్యులు సాయిని సీతయ్య, బల్గూరి సైదులు, కంపసాటి నాగరాజు ,ఉల్లి నాగమణి, నిరుడు బిక్షం కుక్కడపు గురవయ్య, దేవాలయ ప్రధాన అర్చకులు నల్లాదీగ కృష్ణమాచార్యులు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నిరంతర కృషి చేస్తుంది: వెంకటేశ్వర్లు

**కోదాడ మే 07 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం లో గల కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి అపార్ట్మెంట్స్ లో అనంతగిరి మండల మహాసభను డేగ ఈరన్న బాణాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జూన్ 9వ తారీకు జరిగే కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలను పరిష్కారానికి పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు గ్రామాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న సమక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు ప్రజాప్రతినిధులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు అనంతరం అనంతగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సిపిఐ మండల కార్యదర్శిగా ఎరసాని రవి ,సహాయ కార్యదర్శులుగా డేగ ఈరన్న, షేక్ లాల్ 15 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బద్దం కృష్ణారెడ్డి బత్తినేని హనుమంతరావు పోతురాజు సత్యనారాయణ వీరబాబు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామం వరకు బీ.టి రోడ్డు నిర్మాణం, వాజేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఏడ్జర్లపల్లి గ్రామం నుండి ముత్తారం వరకు బీ.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 లక్షల వ్యాయంతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనాన్ని ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామంలో 57 మందికి, వాజేడునాగారం గ్రామంలో 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రంలో 8 లక్షల 19 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని, గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని, రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుందని, నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20



లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు మండలంలో అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశలవారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరతగతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని, వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లులు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని, 15 ఇండ్లు గ్రౌండ్ నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని, ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రా, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్, తదితర శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**కోదాడ మే 07 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ:శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానునురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్రా భారతమ్మ, యర్రా. శ్రీనివాసరావు,జ్యోతి, చంద్రశేఖర్,అనూష,యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి.





లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.